# ఘన పదార్థాల యాంత్రిక ధర్మాలు

## ముఖ్యాంశాలు

1. విరూపణ బలాన్ని తీసివేసిన తర్వాత వస్తువు తన తొలి ఆకారాన్ని లేదా పరిమాణాన్ని పొందుటను స్థితిస్థాపకత అంటారు.
2. విరూపణ బలాన్ని తీసివేసిన తరువాత కూడా వస్తువు తన పూర్వ స్థితిని పొందకుండుటను అస్థితిస్థాపకత అంటారు
3. **ప్రతిబలము**

   ప్రమాణ వైశాల్యమునకు గల పున:స్థాపక బలాన్ని ప్రతిబలము అంటారు.

   ప్రతిబలము : $\frac{\text{బలము}}{\text{వైశాల్యము}} = \frac{F}{A}$

4. **వికృతి**

   ప్రమాణ పరిమాణము గల వస్తువులోని మార్పును వికృతి అంటారు.

   వికృతి = $\frac{\text{సాగుదల}}{\text{తొలిపొడవు}} = \frac{e}{l}$

5. **హుక్ సూత్రము**

   స్థితిస్థాపక అవధిలో ప్రతిబలము వికృతికి అనులోమానుపాతంలో ఉంటుంది.

   ప్రతిబలము $\propto$ వికృతి (లేదా) $\frac{\text{ప్రతిబలం}}{\text{వికృతి}}$ = స్థిరాంకం $(E)$

   ప్రతిబలము మరియు వికృతిల నిష్పత్తిని స్థితిస్థాపకతా గుణకం అంటారు.

   ప్రమాణం = $N/m^2$

   మితిఫార్ములా $= ML^{-1}T^{-2}$

6. **అనుదైర్ఘ్య వికృతి**

   పొడవులోని మార్పుకు మరియు తొలి పొడవుకు గల నిష్పత్తిని అనుదైర్ఘ్య వికృతి అంటారు.

   అనుదైర్ఘ్య వికృతి = $\frac{\text{పొడవులో మార్పు}}{\text{తొలి పొడవు}} = \frac{\Delta l}{l}$

7. **విమోటన వికృతి**

   వస్తువు యొక్క ఉపరితల స్థానభ్రంశానికి మరియు స్థిర పొరనుంచి దానికి గల దూరానికి గల నిష్పత్తిని విమోటన వికృతి అంటారు.

www.sakshieducation.com




విమోటన వికృతి

విమోటన వికృతి $\theta = \frac{AA^1}{AD}$

**8. ఘనపరిమాణం (లేదా) స్థూల వికృతి**

ఘనపరిమాణంలోని మార్పుకు మరియు తొలి ఘనపరిమాణమునకు గల నిష్పత్తిని ఘనపరిమాణ వికృతి అంటారు.

ఘనపరిమాణ వికృతి $= \frac{\text{ఘనపరిమాణంలో మార్పు}}{\text{తొలి ఘనపరిమాణం}} = \frac{\Delta V}{V}$

**9. యంగ్ గుణకము** $(Y)$

అనుపాత అవధి లోపల అనుదైర్ఘ్య ప్రతి బలానికి మరియు అనుదైర్ఘ్య వికృతికి గల నిష్పత్తిని యంగ్ గుణకము అంటారు.

యంగ్ గుణకం $(Y) = \frac{\text{అనుదైర్ఘ్య ప్రతిబలం}}{\text{అనుదైర్ఘ్య వికృతి}}$

**10. దృఢతా గుణకము** $(n)$

అనుపాత అవధి లోపల విమోటన ప్రతిబలానికి మరియు విమోటన వికృతికి గల నిష్పత్తిని దృఢతా గుణకం అంటారు.

దృఢతా గుణకం $(n) = \frac{\text{విరూపణ ప్రతిబలం}}{\text{విరూపణ వికృతి}}$

**11. స్థూల గుణకం** $(K)$

అనుపాత అవధి లోపల స్థూల ప్రతిబలానికి మరియు స్థూల వికృతికి గల నిష్పత్తిని స్థితిస్థాపక స్థూల గుణకం అంటారు.

స్థూల గుణకం $K = \frac{\text{ప్రతిబలం}}{\text{స్థూల వికృతి}}$

**12. పాయిజాన్ నిష్పత్తి**

పార్శ్వీయ సంపీడన వికృతి మరియు అనుదైర్ఘ్య వికృతుల నిష్పత్తిని పాయిజాన్ నిష్పత్తి అంటారు.



www.sakshieducation.com

$$\sigma = \frac{\text{పార్శ్వీయ వికృతి}}{\text{అనుదైర్ఘ్య వికృతి}}$$

$$\sigma = \frac{-\left(\Delta r/r\right)}{\left(\Delta l/l\right)}$$

సైద్ధాంతిక అవధులు : $-1$ మరియు $0.5$.

ప్రాయోగిక అవధులు : $0$ మరియు $\frac{1}{2}$.

13. ప్రమాణ ఘనపరిమాణానికి వికృతి శక్తి $= \frac{1}{2} \times$ ప్రతిబలం $\times$ వికృతి

14. **స్థితిస్థాపక బడలిక**

ఒక వస్తువు పై అనేక సార్లు ప్రతిబలాన్ని ప్రయోగించిన, అది తాత్కాలికంగా స్థితిస్థాపక గుణాన్ని కోల్పోయే స్వభావాన్ని వస్తువు యొక్క స్థితిస్థాపక బడలిక అంటారు.

## అతి స్వల్పసమాధాన ప్రశ్నలు

1. **స్థితి స్థాపకతలో హుక్ నియమాన్ని తెలపండి.**

**జ:** **హుక్ సూత్రము**

స్థితి స్థాపక అవధిలో, ప్రతిబలము వికృతికి అనులోమానుపాతంలో ఉంటుంది.

$\therefore$ ప్రతిబలము $\propto$ వికృతి (లేదా) $\frac{\text{ప్రతిబలము}}{\text{వికృతి}} =$ స్థిరాంకము $(E)$

ఇందు $E$ స్థితిస్థాపకతా గుణకము అంటారు.

2. **ప్రతిబలం యొక్క ప్రమాణాలు, మితిఫార్ములాను తెలపండి.**

**జ:** ప్రతిబలము $= \frac{\text{బలం}}{\text{వైశాల్యం}} = \frac{F}{A}$

ప్రమాణాలు $= N/m^2$

మితిఫార్ములా $= ML^{-1}T^{-2}$

3. **స్థితిస్థాపక గుణకం యొక్క ప్రమాణాలు, మితిఫార్ములాను తెలపండి.**

**జ:** స్థితిస్థాపక గుణకం $(E)$ = $\frac{\text{ప్రతిబలం}}{\text{వికృతి}}$

www.sakshieducation.com

ప్రమాణము = $N/m^2$

మితిఫార్ములా $= ML^{-1}T^{-2}$

**4. సంపూర్ణ స్థితిస్థాపక, ప్లాస్టిక్‌లకు సమీపంగా ఉండే వస్తువులకు ఉదాహరణలు ఇవ్వండి.**

**జ:** 1) దాదాపు సంపూర్ణ స్థితిస్థాపక వస్తువు - క్వార్ట్జ్ తంత్రి

2) దాదాపు పరిపూర్ణ అస్థితిస్థాపక వస్తువు - బంకమట్టి, మైనం.

## స్వల్పసమాధాన ప్రశ్నలు

**1. యంగ్ గుణకం, స్థూల గుణకం, దృఢతా గుణకాలను నిర్వచించండి.**

**జ:** **1. యంగ్ గుణకము** $(Y)$

అనుపాత అవధి లోపల అనుదైర్ఘ్య ప్రతి బలమునకు మరియు అనుదైర్ఘ్య వికృతికి గల నిష్పత్తికి యంగ్ గుణకము అంటారు.

యంగ్ గుణకం $(Y)$ = $\dfrac{\text{అనుదైర్ఘ్య ప్రతిబలం}}{\text{అనుదైర్ఘ్య వికృతి}}$

$$Y = \frac{F}{A} \times \frac{l}{\Delta l}$$

$l =$ తొలి పొడవు.

$\Delta l =$ పొడవులో మార్పు.

$A =$ తీగ మధ్యచ్ఛేద వైశాల్యము. అయిన, సున్నా నుండి '$F$' వరకు పెంచిన తీగలో సాగుదల '$e$'

$F =$ తీగ పైగల బలం.

**2. దృఢతా గుణకము** $(n)$

అనుపాత అవధి లోపల విమోటన ప్రతిబలానికి మరియు విమోటన వికృతికి గల నిష్పత్తిని దృఢతా గుణకం అంటారు.

దృఢతా గుణకం $(n)$ : దృడతా గుణకం $n$ = $\dfrac{\text{విరూపణ ప్రతిబలం}}{\text{విరూపణ వికృతి}} = \dfrac{F}{A\theta}$

**3. స్థూల గుణకం** $(K)$ **:** అనుపాత అవధి లోపల స్థూల ప్రతిబలానికి మరియు స్థూల వికృతికి గల నిష్పత్తిని స్థితిస్థాపక స్థూల గుణకం అంటారు.

స్థూల గుణకం $K = \dfrac{\text{ప్రతిబలం}}{\text{స్థూల వికృతి}} = \dfrac{-PV}{\Delta V}$

ప్రతిబలం పెరిగిన ఘనపరిమాణం తగ్గుతుందని ఋణసంజ్ఞ సూచిస్తుంది.

www.sakshieducation.com

**2. వికృతి శక్తిని నిర్వచించి, వికృతి శక్తికి సూత్రాన్ని రాబట్టండి.**

**జ:** **వికృతి శక్తి :** వస్తువు విరూపణ వలన దానిలో నిల్వ ఉండే శక్తిని వికృతిశక్తి అంటారు.

**వికృతి శక్తి సమీకరణం**

పొడవు '$L$' మరియు వైశాల్యం '$A$' గల ఒక సన్నని ఏకరీతి తీగ ఒక కొనను దృఢమైన ఆధారమునకు బిగించి, మరొక కొనపై బాహ్యబలాన్ని ప్రయోగించామనుకొండి. తీగలో సాగుదల x అయిన, దాని పై ప్రయోగిస్తున్న బలపరిమాణం '$F$' అనుకొండి.

$$F = \frac{YAx}{L}$$

తీగలో dx సాగుదలకు జరిగిన పని $dW = F.dx \Rightarrow dW = \frac{YAx}{L}dx$

తీగలో x సాగుదలకు జరిగిన మొత్తం పని,

$$\int_0^x dW = \int_0^x dW = \int_0^x \frac{YAx}{L}dx \Rightarrow W = \frac{YAx^2}{2L}$$

ఈ పని తీగలో వికృతి శక్తి రూపంలో నిల్వ ఉంటుంది.

$$\therefore E = \frac{YAx^2}{2l}$$

$\therefore$ తీగలో వికృతి శక్తి $E = \frac{1}{2} \times \frac{Yx}{L} \times \frac{x}{L} \times AL = \frac{1}{2} \times$ ప్రతిబలము $\times$ వికృతి $\times$ ఘనపరిమాణం

ప్రమాణ ఘనపరిమాణానికి వికృతి శక్తి $= \frac{1}{2} \times$ ప్రతిబలము $\times$ వికృతి

**3. క్రమంగా భారం పెరుగుతు పోయినప్పుడు తీగ ప్రవర్తనను ఏ విధంగా ఉంటుందో విశదీకరించండి.**

**జ:** ఒక దృఢమైన ఆధారమునకు తీగ ఒక కొనను బిగించి, రెండవ కొనకు కొంత భారాన్ని వ్రేలాడదీమాలి. ఆ భారాన్ని క్రమంగా పెంచుతు , ప్రతిబలం మరియు అనుదైర్ఘ్య వికృతుల మధ్య గీయబడిన గ్రాఫ్ పటంలో చూపబడి ఉంది.

**1) అనుపాత అవధి**

బిందువు $A$ వరకు ప్రతిబలం మరియు వికృతికి అనులోమానుపాతంలో ఉంటుంది. దీనిని 'అనుపాత అవధి' అంటారు.




**2) స్థితిస్థాపక అవధి**

ప్రతిబలం ఇంకా పెరిగిన తీగ బిందువు $B$, వరకు హుక్ నియమాన్ని పాటించదు. తీగ నుండి భారాన్ని తీసివేస్తే $BAO$ మార్గంలో యథాస్థానాన్ని చేరును. బిందువు $B$ ని 'స్థితిస్థాపక అవధి' అందురు.

**3) ఈగే స్థానం**

$B$ బిందువును దాటి ప్రతిబలాన్ని పెంచితే ఈగుట ప్రారంభమగును. ఈ స్థానాన్ని 'ఈగేస్థానం' అందురు. ఈగే స్థానం ($BC$) వద్ద తీగ ప్రవాహి వలె ప్రవర్తిస్తుంది.

**4) శాశ్వత స్థితి**

తీగ పొడవు శాశ్వతంగా $OP$ అవుతుంది. ఈ సాగుదలను 'శాశ్వత స్థితి' అంటారు.

**5) విచ్ఛేదన బిందువు**

$C$ బిందువును దాటిన పిమ్మట వ్యాసార్థం క్రమంగా తగ్గి, తుదకు తెగిపోవును. $D$ బిందువును విచ్ఛేదన బిందువు అంటారు.

**4. వంతెనలు, భవనాలు నిర్మాణంలో భారం వితరణ చెందని స్తంభాల కంటే వితరిత స్తంభాలను వాడతారు, ఎందుకు ?**

**జ:** పెద్ద పెద్ద భవనాలు కట్టేటప్పుడు స్తంభాలు వెయటం తప్పనిసరి. ఇవి ఎక్కువ బరువులను మోస్తాయి, గుండ్రంగా ఉన్న స్తంభం (ఎ) కంటే చివరల వంగి ఉన్న స్తంభం (బి) ఎక్కువ బరువులను మోస్తుంది.



(a) (b)

www.sakshieducation.com

## దీర్ఘసమాధాన ప్రశ్నలు

1. **స్థితిస్థాపకతలోని హుక్ నియమాన్ని నిర్వచించి, తీగ పదార్థపు యంగ్ గుణకము కనుగొను ప్రయోగమును వివరించండి.**

**జ: హుక్ సూత్రము**

స్థితి స్థాపక అవధిలో, ప్రతిబలము వికృతికి అనులోమానుపాతంలో ఉంటుంది.

$\therefore$ ప్రతిబలము $\propto$ వికృతి (లేదా) $\frac{\text{ప్రతిబలం}}{\text{వికృతి}} = \text{స్థిరాంకం} \quad (E)$

ఇందు $E$ స్థితిస్థాపకతా గుణకం అంటారు.

**తీగ యంగ్ గుణకమును నిర్ణయించుట**

**వర్ణన**

పరికరము పటంలో చూపబడినది. ఇందు సర్వసమానమైన $A$ మరియు $B$ అను రెండు తీగలు దృఢమైన ఆధారం నుండి వ్రేలాదీయబడి ఉంటుంది. వీటిలో ఒక తీగను ( $A$ ) నిర్దేశ తీగ అంటారు. దీని అడుగు భాగాన మిల్లీమీటరు స్కేలు $M$ మరియు భారాలు ఉంచేందుకు పళ్ళెంను వ్రేలాడదీస్తారు.రెండవ దానిని ( $B$ ) ప్రయోగిక తీగ అంటారు. దీనికి తెలిసిన బరువులు ఉంచేందుకు పళ్ళెంను వ్రేలాడదీస్తారు. ప్రాయోగిక తీగ $B$ అడుగున సూచీని వెర్నియర్ స్కేలు (V) తో కలపాలి. పళ్ళెంలో భారాలను ఉంచి, వెర్నియర్ అమరిక ద్వారా తీగ యొక్క సాగుదలను కనుక్కోవాలి.




**ప్రయోగ విధానము**

నిర్దేశ తీగ మరియు ప్రాయోగిక తీగలు వంపులు లేకుండా ఉండటానికి తగినంత బరువులను వేసి

వెర్నియర్ రీడింగ్‌ను గుర్తించాలి. ఇప్పుడు ప్రాయోగిక తీగపై అదనపు బరువులను వేసి మరలా వెర్నియర్ రీడింగ్‌ను గుర్తించాలి. రెండు రీడింగులలో తేడా తీగలో సాగుదలను ఇస్తుంది.

$$Y = \frac{gl}{\pi r^2}\left(\frac{m}{e}\right) N/m^2$$

పై సమీకరణం నుండి తీగ పదార్థ యంగ్ గుణకాన్ని కనుగొనవచ్చు.

**జాగ్రత్తలు**

1. తీగ పై వ్రేలాడదీయు బరువులు స్థితి స్థాపక అవధిలో ఉండాలి.

## లెక్కలు

**1. $1mm$ వ్యాసం గల రాగి తీగను $10N$ బలంతో సాగదీస్తే తీగలో ఏర్పడే ప్రతిబలాన్ని కనుక్కోండి.**

**జ:** $d = 1mm = 1\times10^{-3}m$ ; $r = 0.5\times10^{-3}m$ ; $F = 10N$

ప్రతిబలం $= \frac{F}{A} = \frac{F}{\pi r^2} = \frac{10}{3.14\times0.25\times10^{-6}} = 1.273\times10^7 N/m^2$

**2. $20cm$ పొడవు గల టంగ్‌స్టన్ తీగను దాని పొడవు $0.1cm$ లో పెరిగేటట్లు సాగదీస్తే తీగ పై ఏర్పడే వికృతిని కనుక్కోండి.**

**జ:** $l = 20cm = 20\times10^{-2}m$ ; $\Delta l = 0.1\times10^{-2}m$

వికృతి $= \frac{\Delta l}{l} = \frac{0.001}{0.2} = 0.005$

**3. ఇనుప తీగను 1%, సాగదీసినట్లయితే దానిలో వచ్చిన వికృతి ఎంత ?**

**జ:** $\frac{\Delta L}{L} = \frac{1}{100}$

$\therefore$ వికృతి $= 10^{-2}$

**4. రాగి, అల్యూమినియం తీగల పొడవుల నిష్పత్తి 3 : 2, వ్యాసాల నిష్పత్తి 2:3 వీటి పై అనువర్తిత బలాల నిష్పత్తి 4:5 గా ఉన్నాయి. రెండు తీగల పొడవుల పెరుగుదల నిష్పత్తిని కనుక్కోండి.**

**జ:** $L_1 : L_2 = 3 : 2$ ; $D_1 : D_2 = 2 : 3$ ; $Y_1 = 1.1\times10^{11}\ Nm^{-2}$ ; $Y_2 = 0.70\times10^{11}\ Nm^{-2}$

$F_1 : F_2 = 4 : 5$ ; $r_1 : r_2 = 2 : 3$

$$Y = \frac{F}{\pi r^2}\frac{L}{\Delta L} \Rightarrow \Delta L = \frac{FL}{Y\pi r^2}$$

$$\frac{\Delta L_1}{\Delta L_2} = \frac{F_1}{F_2}\frac{L_1}{L_2}\frac{r_2^2}{r_1^2}\frac{Y_2}{Y_1} = \frac{4}{5}\times\frac{3}{2}\times\frac{9}{4}\times\frac{0.7}{1.1} = \frac{189}{110}$$

5. ఒకే పదార్థంతో చేసిన రెండు తీగల వ్యాసార్థల, పొడవుల నిష్పత్తులు ఒకే విధంగా ఉన్నాయి. ఆ నిష్పత్తి 1:2 రెండింటిలోనూ వచ్చిన దైర్ఘ్యవృద్ధి సమంగా ఉంటే, వాటి పై వేసిన భారాల నిష్పత్తి ఎంత ?

జ: $r_1 : r_2 = 1 : 2$ ; $l_1 : l_2 = 1 : 2$ ; $e_1 = e_2$ ; $Y_1 = Y_2$

$$Y = \frac{Mg}{\pi r^2}\frac{L}{e}$$

$$\Rightarrow \frac{M_1}{M_2} = \frac{L_2}{L_1} \times \frac{r_1^2}{r_2^2} = \frac{2}{1} \times \frac{1}{4} = \frac{1}{2}$$

6. **2.5m** పొడవు, **1.5** $\times$ **$10^{-6}$ $m^2$** మధ్యచ్ఛేద వైశాల్యం ఉన్న లోహతీగను **2mm** సాగదీశారు. తీగ యంగ్ గుణకం **1.25** $\times$ **$10^{11}$ $Nm^{-2}$** అయితే దానిలో ఉండే తన్యతను కనుక్కోండి.

జ: $L = 2.5$ m ; $A = 1.5 \times 10^{-6}$ $m^2$ ; $e = 2$ mm $= 2 \times 10^{-3}$ m ; $Y = 1.25 \times 10^{11}$ $Nm^{-2}$

$F = ?$

$$F = \frac{YAe}{L} = \frac{1.25 \times 10^{11} \times 1.5 \times 10^{-6} \times 2 \times 10^{-3}}{2.5} = 150\ N$$

7. ఒక పదార్థంతో చేసిన **2cm** భుజం కలిగిన ఘనం పై ప్రయోగించిన **0.3N** సర్పాబలం దాని పై తలాన్ని **0.15cm** స్థానభ్రంశం చెందించింది. ఘనం కింది తలాన్ని స్థిరంగా ఉంచారు. పదార్థం విమోటన గుణకం కనుక్కోండి

జ: $\tan\theta = = \frac{0.15}{2}$

$$\eta = \frac{F}{A \times \text{Tan}\,\theta}$$

$$\eta = \frac{F}{A \times \text{Tan}\,\theta} = \frac{0.3 \times 2}{4 \times 10^{-4} \times 0.15} = 10^4\ Pa$$

8. ఇచ్చిన నీటి ఘనపరిమాణాన్ని 2% తగ్గించడానికి ఎంత పీడనం అవసరమవుతుంది ? నీటి ఆయత గుణకం **2.2** $\times$ **$10^9$ N $m^{-2}$**.

జ: $K = 2.2 \times 10^9\, Nm^{-2}$ ,; $\frac{\Delta V}{V} = 2\% = \frac{2}{100}$

$$P = K\frac{\Delta V}{V} = 2.2 \times 10^9 \times \frac{2}{100} = 4.4 \times 10^7\ Nm^{-2}$$

# అదనపు లెక్కలు

1. **కింద ఇచ్చిన రెండు ప్రవచనాలను జాగ్రత్తగా చదివి అది తప్పా, ఒప్పా కారణాలతో వివరించండి,**
**ఎ) రబ్బరు యంగ్ గుణకం ఉక్కు కంటే ఎక్కువ**
**బి) తీగ చుట్ట సాగుదలను దాని విమోటన గుణకం ఆధారంగా నిర్ణయించవచ్చు**

**జ:** ఎ) తప్పు. ఇచ్చిన ప్రతిబలానికి రబ్బరులో వికృతి ఎక్కువ.
బి) ఒప్పు. తీగ చుట్టను సాగదీస్తే, తీగ పొడవు మారకుండా, దాని ఆకారం మారుతుంది.

2. **హిందూ మహాసముద్రం సరాసరి లోతు సుమారు 3000m. మహాసముద్రం అడుగు భాగంలో నీటి అంశిక సంపీడనం $\Delta V/V$ లెక్కించండి. నీటి ఆయత గుణకం $2.2\times10^{9}\ Nm^{-2}$. ($g=10\,ms^{-2}$ గా తీసుకొండి)**

**జ:** $p = hdg = 3000\times1000\times10 = 3\times10^{7}\ Nm^{-2}$

$$\Delta V/V = \frac{\text{Stress}}{K} = \frac{3\times10^{7}}{2.2\times10^{9}} = 1.36\times10^{-2}$$

3. **4.7m పొడవు $3.0\times10^{-5}m^{2}$ మధ్యచ్ఛేద వైశాల్యం ఉన్న ఉక్కు తీగ, 3.5m పొడవు, $4.0\times10^{-5}m^{2}$ మధ్యచ్ఛేద వైశాల్యం ఉన్న రాగి తీగ రెండూ ఇచ్చిన భారం వల్ల సమానంగా సాగాయి. ఉక్కు రాగి యంగ్ గుణకాల నిష్పత్తి ఎంత ?**

**జ:** $A_1 = 3.0\times10^{-5}m^{2}\ ;\ L_1 = 4.7\,m$

$A_2 = 4.0\times10^{-5}\ m^{2}\ ;\ L_2 = 3.5\,m$

$$Y_1 = \frac{F_1}{A_1}\times\frac{L_1}{\Delta L_1} = \frac{F\times4.7}{3.0\times10^{-5}\times\Delta L}$$

$$Y_2 = \frac{F_2}{A_2}\times\frac{L_2}{\Delta L_2} = \frac{F\times3.5}{4\times10^{-5}\times\Delta L}$$

$$\frac{Y_1}{Y_2} = \frac{4.7\times4\times10^{-5}}{3.5\times3.0\times10^{-5}} = 1.8$$

4. **అల్యూమినియం ఘనం అంచు పొడవు 10cm ఘనం ఒక తలాన్ని నిలువు గోడకు గట్టిగా బిగించారు. ఘనం ఎదురు తలానికి 100kg ద్రవ్యరాశిని తగిలించారు. అల్యూమినియం విమోటన గుణకం 25GPa. ఈ తలం నిట్టనిలువు అపవర్తనం ఎంత ?**కాని

**జ:** $A = 0.10\times0.10 = 10^{-2}m^{2}\ ;\ F = mg = 100\times10\,N$

$$\Delta L = \frac{FL}{A\eta} = \frac{(100\times10)\times0.10}{10^{-2}\times(25\times10^{9})} = 4\times10^{-7}m$$

5. స్కీయింగ్ ప్రాంతంలో ఉన్న చైర్ లిఫ్ట్ ను మోసే ఉక్కు కేబుల్ వ్యాసార్థం 1.5cm గరిష్ఠ ప్రతిబలం విలువ $10^8\ Nm^{-2}$ ను దాటకూడదు. అంటే కేబుల్ గరిష్ఠంగా ఎంత బరువును మోయగలదు.

జ: బలము = ప్రతి బలము × మధ్యచ్ఛేద వైశాల్యము

$$F = 10^8\times\pi r^2 = 10^8(22/7)\times(1.5\times10^{-2})^2 = 7.7\times10^4 N.$$

6. 1.0m సహజ పొడవు ఉక్కు, తీగ ఒక చివర 14.5kg ద్రవ్యరాశిని కట్టి నిలువు తలంలో వృత్తాకారంగా తిప్పారు. దాని కనిష్ఠ బిందువు వద్ద కోణీయవేగం 2rev/s. తీగ మధ్యచ్ఛేద వైశాల్యం $0.065\,cm^2$ ద్రవ్యరాశి వృత్తాకార పథంలో కనిష్ఠ బిందువు వద్ద ఉన్నప్పుడు తీగలో వచ్చే దైర్ఘ్యవృద్ధిని లెక్కించండి.

జ: $m = 14.5kg$ ; $r = 1m$ ; $\omega = 2rps$ ; $A = 0.065\times10^{-4}m^2$

$$F = mg + mrw^2 = mg + mr4\pi^2v^2$$

$$= (14.5\times9.8) + \left(14.5\times1\times4\times\left(\frac{22}{7}\right)^2\times2^2\right) = 2433.7\ N$$

కాని $$\Delta L = \frac{FL}{AY} = \frac{2433.7\times1}{(0.065\times10^{-4})\times(2\times10^{11})} = 1.87\times10^{-3}m$$

$$\therefore \Delta L = 1.87\,mm$$

7. 10atm హైడ్రాలిక్ పీడనానికి గురిచేసిన గాజు పలక ఘనపరిమాణంలో వచ్చే అంశిక మార్పు కనుక్కోండి.

జ: $P = 10\,atm = 10\times1.013\times10^5\,Pa$ ; $K = 37\times10^9\,Nm^{-2}$

$$= \frac{\Delta V}{V} = \frac{P}{K} = \frac{10\times1.013\times10^5}{37\times10^9} = 2.74\times10^{-5}$$

$$\therefore \frac{\Delta V}{V} = 2.74\times10^{-5}$$

www.sakshieducation.com

8. $7.0 \times 10^6 Pa$. హైడ్రాలిక్ పీడనానికి గురయిన **10cm** భుజం ఉన్న ఘన రాగి ఘనం ఏర్పడే ఘనపరిమాణ సంకోచాన్ని నిర్ణయించండి.

జ: $L = 10\,cm = 0.10m$ ; $P = 7.0 \times 10^6 Pa$

$K = 140\,GPa = 140 \times 10^9 Pa$

$$K = \frac{PV}{\Delta V} = \frac{PL^3}{\Delta V}$$

Or $\Delta V = \dfrac{(7 \times 10^6) \times (0.10)^3}{140 \times 10^9} = 5 \times 10^{-2} mm^3$

9. పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న మరీనా అగాధం లోతు ఒక చోట ఉపరితలం నుంచి **11km** ఉంటుంది. అగాధం అడుగు భాగంలో ద్రవ పీడనం సుమారు $1.1 \times 10^8 Pa$ గా ఉంటుంది. సముద్రంలో $0.32\,m^3$ తొలి ఘనపరిమాణం ఉన్న ఉక్కు బంతిని వదిలినప్పుడు అది అగాధం అడుగుకు చేరుకొంది. అక్కడ బంతి ఘనపరిమాణంలో వచ్చే మార్పు ఎంత ?

జ: $P = 1.1 \times 10^8 Pa, V = 0.32\,m^3, K = 1.6 \times 10^{11} Pa$

$$\Delta V = \frac{PV}{K} = \frac{(1.1 \times 10^8) \times 0.32}{1.6 \times 10^{11}} = 2.2 \times 10^{-4} m^3$$

www.sakshieducation.com